# 25నుంచి 'మా - ది ఎటర్నెల్ ట్రూత్' ప్రదర్శన

అడయార్, డిసెంబరు 19: స్థానిక మైలాపూరు లోని ఆర్.కే.స్వామి హాలులో ఈనెల 25వ తేదీ నుంచి 'మా - ది ఎటర్నల్ ట్రూత్' పేరుతో ప్రముఖ భరత నాణ్య కళాకారిణి, టీచర్ బాలాదేవి చంద్రశేఖర్ తన ప్రదర్శనను ప్రారంభించనున్నారు. తల్లి ప్రకృతి, తల్లి ప్రేమకు గత స్వభావాన్ని నివాళి అర్పిస్తూ ఈ క్లిష్టమైన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భారతీయ సాహిత్యంలోని పురాతన గ్రంథాలు, తాత్విక సందర్భాల ప్రేరణతో ఈ ప్రదర్శనను నిర్వహించన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహించనున్నారు. తొలిరోజున మైలాపూర్‌లోని ఆర్కే స్వామి హాలు, 30వ తేదీన కార్తీక్ ఫైన్ ఆర్ట్స్, భారతీయ విద్యాభవన్, 3వ తేదీన టి.నగర్‌లోని కృష్ణగాన సభ, 5వ తేదీన మైలాపూరులోని భారతీయ విద్యా భవన్‌లో ఈ ప్రదర్శన నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.



బాలాదేవి చంద్రశేఖర్